


# మనం మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం | 20 | నవంబర్ | 2023 | పేజీలు : 7




## నియ్యత్ ఉంటేనే

# బర్కత్

- కేసీఆర్ చేతుల్లోనే తెలంగాణ భద్రం
- అసత్య ప్రచారాలకు ఆగం కావద్దు
- సద్ది తిన్న రేవు తలవాలె
- రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు

సిద్దిపేట, నవంబర్ 19, మనం న్యూస్ ప్రతినిధిః నిజాయితీ ఎంత ఉంటే మనిషికి అంత కలిసివస్తుందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మంచి పని చేసే వాళ్లకు ఎప్పుడూ మంచే జరుగుతుందని, కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఇప్పుడిప్పుడే ఎదుగుతోందని, తాగునీళ్లు, సాగునీళ్లు, రైతు సంక్షేమం గాడిలో, విద్య, వైద్యం గాడిలో పడిందని, రాబోయే రోజుల్లో సమగ్రాభివృద్ధికే ప్రాధాన్యత అన్నారు. ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర వ్యాప్తంగా పేరెంట్స్

మిగతా 2లో..




**ప్రత్యేక గీతం విడుదల**

ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో హరీష్‌రావుకు మద్దతుగా ప్రముఖ గాయకుడు రాహుల్‌సిప్లిగంజ్ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రత్యేక గీతాన్ని మంత్రి హరీష్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీస్‌రావు మాట్లాడుతూ సిప్లిగంజ్ ఎంతో ప్రేమతో ప్రత్యేక పాటను రూపొందించడం సంతోషంగా ఉందని, రాహుల్‌కు మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు బెల్లంకొండ వెంకట్, గుండు రవితేజ, పాల సందీప్, గట్టు నర్సింలు, రెబల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పాలనలో

# కొలువులు కూపన్‌లు నిల్

- క్వాటర్ దుకాణాలు మాత్రం ఫుల్
- ఓట్ల సమయంలో కొత్త పథకాలతో బిఆర్ఎస్ మాయ
- దుబ్బాకపై హరీష్‌రావుది కపట ప్రేమ
- కమలం పువ్వు గుర్తుకు ఓటేస్తే భవిష్యత్తు బంగారుమయం
- దుబ్బాక బీజేపి అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు

3లో





## దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి

# ముత్యంరెడ్డి చలువే

- బిఆర్ఎస్, బీజేపిలు ప్రజలను మోసం చేశాయి
- మాయమాటలు నమ్మి మరోసారి మోసపోవద్దు
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సంపూర్ణాభివృద్ధి
- ప్రజలు ధర్మం వైపు నిలబడాలి
- కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

2లో



## అవినీతి అంతం బీజేపి పంతం

### బిఆర్ఎస్‌ను ఇంటికి సాగనంపాలె



ములుగు, నవంబర్ 19, మనం న్యూస్ః రాష్ట్రంలో సాగుతున్న బిఆర్ఎస్ అవినీతి పాలనను అంతం చేయడమే బీజేపి పార్టీ లక్ష్యమని బీజేపి మోర్చా జిల్లా కార్యదర్శి మన్నె శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రోజున ములుగు మండలం చిలసాగర్ గ్రామంలో బీజేపి కార్యకర్తలతో కలిసి గజ్వేల్ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్ధతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయకుండా ప్రజలను పూర్తిగా మోసం చేసిందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మాయమాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని, అవినీతి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకే ఈటల రాజేందర్ గజ్వేల్‌కు వస్తున్నారన్నారు. కావున ప్రజలంతా ఈసారి ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నియ్యత్ ఉంటేనే బర్కత్

మొదటి పేజీ తరువాయి..

అంతా బిఆర్ఎస్‌కే మద్ధతంటూ ప్రకటించారు. ఈ మేరకు హరీష్‌రావుకు మద్ధతు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ ఒకనాడు సర్కారు బడులంటే కనీస సౌకర్యాలకు ఇబ్బంది పడేవారని, కానీ నేడు కార్పోరేట్‌కు ధీటుగా గురుకులాలను తీర్చిదిద్దామని, సీట్ల కోసం తమ వద్దకు ఏటా 500లకు పైగా విజ్ఞాపనలు వస్తున్నాయన్నారు. ఎవరైతే పరీక్ష బాగా రాస్తారో వారికే గురుకులాల్లో సీట్లు వస్తాయని, ఇప్పుడిప్పుడే విద్యా వ్యవస్థ గాడిలో పడిందని, ఒకనాడు 268 ఉన్న గురుకులాలు నేడు వేయికి చేరాయన్నారు. గురుకులాల్లో పదవ తరగతి పూర్తయి బయటకు వెళ్తే ఇబ్బంది పడుతారని, గురుకులాలను ఇంటర్మీడియట్‌కు అప్‌గ్రేడ్ చేశామని, రాబోయే రోజుల్లో డిగ్రీ వరకు కొనసాగించనున్నట్లు తెలిపారు. గురుకులాల్లో డిగ్రీ చదవడమంటే దాదాపు విద్యార్థుల జీవితం గాడిన పడినట్టే అన్నారు. ఎంసెట్, నీట్‌లలో నాణ్యమైన శిక్షణ ఇస్తున్నామని, ఫలితంగా 6652 మంది డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లుగా తయారయ్యారన్నారు. విదేశాల్లో చదువుకుంటే రూ. 20 లక్షలు ఇస్తున్నామని, ఇప్పటి వరకు ఆరు వేల మందికి పైగా నిరుపేద విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఒక్కో విద్యార్థిపై ఏటా లక్ష రూపాయలు ఖర్చు చేస్తూ సన్న బియ్యంతో అన్నం పెడుతున్నామన్నారు. సద్ది తిన్న రేవు తలవాలని పెద్దలంటారు. విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్న బిఆర్ఎస్‌కు అండగా ఉండాలన్నారు. గురుకులాలు బిసిలకు, మైనార్టీలకు ఉన్నాయని, అగ్రవర్ణ పేదలకూ కావాలనే డిమాండ్ పెరిగిందని, రాబోయే రోజుల్లో అన్ని నియోజకవర్గాల్లో అగ్రవర్ణ పేదల కోసం గురుకులాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి కనీస అవగాహన లేదని, వారి మేనిఫెస్టో చూస్తుంటే అసలు వారికి అవగాహన ఉందా అనే అనుమానం వస్తుందన్నారు. ఉచిత మోకాలి చిప్ప మార్పు శస్త్ర చికిత్సను ఉచితంగా చేస్తామని మేనిఫెస్టోలో చూస్తుంటే నవ్వొస్తుందని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎప్పటినుండో ఉచితంగా



సర్జరీలు జరుగుతున్నాయన్నారు. పుట్టిన బిడ్డ తల్లి ఒడిలో ఎంత భద్రంగా ఉంటుందో, ఉద్యమాల ద్వారా సాధించుకున్న తెలంగాణ ఉద్యమ నాయకుడు కేసీఆర్ చేతుల్లోనే అభివృద్ధి చెందుతుందన్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలను చూసి ఆందోళనకు గురి కావద్దని, ఎప్పటికప్పుడు అసత్యప్రచారాలను తిప్పికొడుతూ బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. ప్రభుత్వం ఏం చేస్తుందో, ఏం చేసిందో మీకంటే బాగా తెలిసినవారెవరూ లేరని, మీరే బిఆర్ఎస్ పార్టీకి బ్రాండ్ అంబాసిడర్లనీ, రోజూ రెండు గంటలు ఎన్నికల నాటికి అప్పుడెట్లుండే,,, ఇపుడెట్లుందో వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు , వైస్ ఛైర్మన్ జంగిటి కనకరాజు, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, రాష్ట్ర గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు లింగయ్య, ప్రతినిధులు వెంకటేశ్వర్లు, చిట్యాల నర్సింలులు పాల్గొన్నారు.



## పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న వృద్ధులు

దౌల్తాబాద్, నవంబర్ 19, మనం న్యూస్ః ఈనెల 30వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 80 ఏళ్లు నిండిన వృద్ధులకు ఎన్నికల కమీషన్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునే సదుపాయం కల్పించింది. ఈ మేరకు దౌల్తాబాద్ మండలంలోని ఇందుప్రియాల్ గ్రామానికి చెందిన 28 వృద్ధులు, 14 మంది వికలాంగులు ఉండగా ఆదివారం 21 మంది ఎన్నికల అధికారుల సమక్షంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా లింగరాజుపల్లి గ్రామంలో వికలాంగులు, వృద్ధులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు.



## దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి

# ముత్యంరెడ్డి చలువే



దుబ్బాక/దుబ్బాక టౌన్, నవంబర్ 19, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిందంటే కేవలం దివంగత నేత మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి అని, వారి ఆశయాలు నెరవేరాలంటే ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని దుబ్బాక కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం దుబ్బాక మండలంలోని రఘోత్తంపల్లి, గోసాన్‌పల్లి, శిలాజీనగర్, వెంకటగిరి తండా, రామక్కపేట, మున్సిపల్ పరిధి లచ్చపేట, ధర్మాజీపేట వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు దుబ్బాక నియోజకవర్గం పచ్చని పంటలతో సస్యశ్యామలంగా ఉందంటే దానికి కారణం కేవలం ముత్యంరెడ్డి కట్టిన చెక్‌డ్యాములే అన్నారు. బూటకపు హామీలతో గెలిచిన బీజేపి, బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని శ్రీనివాస్‌రెడ్డిపేర్కొన్నారు. అదనపు టిఎంసి కాలువ నిర్మాణానికి భూ సేకరణ సమయంలో మాట ఇచ్చిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఇచ్చిన హామీని మోసం చేశాడని దుయ్యబట్టారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని ఎమ్మెల్యే రఘునందన్‌రావు నెరవేర్చలేదని, ఆయనకు ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంత మందికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టించారో సమదాధానం ఇవ్వాలని, నిరుద్యోగ భృతి, పెండింగ్‌లో ఉన్న




నిర్వాసితుల పరిహారాలు, అందించకుండా తాత్సారం చేస్తున్నారని, మల్లన్న సాగర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మహాఅంటే 100 కోట్లు ఇచ్చేయండని చెప్పిన సీఎం కేసీఆర్ ఇంత వరకు వారికి న్యాయం చేయలేదని ఎద్దేవా చేశారు. గడీల పాలన పోవాలని, ప్రజల వద్దకే పాలన అందించే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటివి ఏ ఒక్క హామీని బిఆర్ఎస్ నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతు భరోసా ద్వారా ఉచిత విద్యుత్, రూ. 2 లక్షల రైతు రుణమాఫీ, ప్రతి ఏటా పట్టాదారులకు రూ. 15 వేలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ.2500ల చేయూత పథకం ద్వారా వృద్ధులకు, ఒంటరి మహిళలకు, బీడి కార్మికులకు అర్హులైన వారికి రూ. 4 వేల పింఛన్ అందిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ. 5 లక్షలు, ఎస్సీ ఎస్టీలకు రూ. 6 లక్షలు, ఇండ్ల స్థలాలు లేని వారికి ఉచితంగా 250 గజాల ఇళ్ల స్థలాన్ని కేటాయించి ఇల్లు నిర్మిస్తామన్నారు. పేద ప్రజకు న్యాయం చేసే కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. ఈ ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్నాయని, ప్రజలు ధర్మం వైపు నడుస్తారని నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు కొంగరి రవి, ఆయా గ్రామాల కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


# బీఆర్ఎస్ పాలనలో

# కొలువులు కూపన్‌లు నిల్

మిరుదొడ్డి, నవంబర్ 19, మనం న్యూస్ః కొలువులు, కూపన్ కార్డులు ఇవ్వలేని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామగ్రామాన క్వాటర్ షాపులు మాత్రం ఏర్పాటు చేశాడని దుబ్బాక బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు విమర్శించారు. ఆదివారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మహిళలు బోనాలు, మంగళహారతులతో రఘునందన్‌రావుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాలంలో అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. బిసిబంధు, దళితబంధు పథకాల పేరుతో ఓట్లు దండుకోవడానికి వస్తున్న బిఆర్ఎస్ నాయకులకు ఓటుతో గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిన పాపాన పోలేదన్నారు. సీఎం కేసీఆర్ పదేళ్లలో ఏఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని ఆరోపించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం కావడంతో నిరుద్యోగులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్తూ ఓట్లు దండుకోవడానికి మళ్లీ కొత్త పథకాలను ప్రజల ముందు ఉంచడం బిఆర్ఎస్ నాయకులకు అలవాటే అన్నారు. వైన్స్ టెండర్లపై ఉన్న చిత్తశుద్ధి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో లేకపోవడం చాలా బాధాకరమన్నారు. సిద్దిపేట ఒక కన్ను, దబ్బాక ఒక కన్ను అనే హరీష్‌రావు సిద్దిపేటను అన్ని రంగాల్లో అభివృద్ధిపరిస్తే దుబ్బాక నియోజకవర్గాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. వారి పరిపాలన కాలంలోనే అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రాన్ని ఎందుకు ప్రకటించలేదని ఎద్దేవా చేశారు. తాను గెలిచిన మూడేళ్లలో గ్రామాల అభివృద్ధికి కృషి చేయడంతోపాటు అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రానికి కృషి చేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. పేద ప్రజలపై కపట ప్రేమ చూపిస్తున్న సీఎం కేసీఆర్ దళితులకు మూడెకరాల భూమి అని చెప్పి, ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్‌రూమ్‌లని చెప్పి ఎందుకివ్వడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో బిసిబంధు, దళితబంధు, గృహలక్ష్మి పథకాల పేరుతో ప్రజల ముందుకు వచ్చి గ్రామానికి ఒకటో రెండో బిసిబంధు పథకం ఇచ్చి మేమిస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయకుండా తూతూమంత్రంగా అమలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టడం సరికాదన్నారు. దుబ్బాక నియోజకవర్గ ప్రజలు ఆలోచించి నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను గెలిపించినట్లయితే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాంతవ్వ, బీజేపి జిల్లా నాయకులు మల్లన్నగారి బిక్షపతి, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణతోపాటు రుద్రారం బీజేపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







**–దుబ్బాకలో...** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం అక్బర్‌పేట భూంపల్లి మండలం చౌదర్‌పల్లి, ఎనగుర్తి, బొప్పా పూర్, రాయపోల్ మండలం టెంకంపేట, బేగంపేట, ఎల్కల్ గ్రామాల్లో బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అన్యాయానికి గురయ్యారన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయని బిఆర్ఎస్ నాయకులను ప్రజలు నిలదీయాలన్నారు. 23 శాతం ఉన్న ఎస్సీలకు మంత్రివర్గంలో ఒక్కరికే మంత్రి పదవి ఇచ్చారని, ఒక్క శాతం ఉన్న వారికి ఐదు మంత్రి పదవులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్‌లు, దళితబంధు, బిసి బంధు, మైనార్టీ బంధు వంటివి అందిస్తామని చెప్పి కేవలం బిఆర్ఎస్ కార్యకర్తలకే పంపిణీ చేసుకున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వైన్స్ టెండర్లపై ఉన్న చిత్తశుద్ధి కొలువుల నోటిఫికేషన్‌లపై లేదని విమర్శించారు. ప్రజలు బాగుండడానికి సబ్ కా సాత్ సబ్ కా వికాస్ ద్వారా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులను బిఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేయలేదని, అసెంబ్లీలో రేషన్ కార్డుల కోసం కొట్లాడినా పట్టించుకోలేదన్నారు. తాను అధికారంలోకి వచ్చాక బొప్పాపూర్, ఆకారం, రఘోత్తంపల్లి, గోసాన్‌పల్లి, శిలాజీనగర్ వరకు కొత్త రోడ్డును మంజూరు చేయించానని, ఎన్నికల కోడ్ పూర్తి కాగానే రోడ్డు పూర్తవుతుందన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటే నేను కావాలో, అమవాస్య, పున్నానికి వచ్చే కొత్త ప్రభాకర్‌రెడ్డి కావాలో ప్రజలే తేల్చుకోవాలని సూచించారు. దుబ్బాకకు రావాల్సిన నిధులన్నీ ఎంపి సిద్దిపేట, గజ్వేల్‌లో పెట్టారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలు కళ్లు తెరిచి నిజాన్ని గ్రహించి ఈసారి ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించి పూర్తిస్థాయి అధికారమిస్తే దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అరిగె కృష్ణ, ఎంపిటిసి బొల్లారం కనకయ్య, నాయకులు వినీత్‌గౌడ్ రాగుల, వెంకటేష్, శ్రీకాంత్‌రావు, భాను ప్రసాద్, చుక్క రాజు, శంకర్, విశ్వం, వెంకటేష్, కనకరాజు, ప్రవీణ్, నారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.





# రాజకీయ ఉనికి కోసమే బీజేపి కాంగ్రెస్‌ల ఆరాటం

-బిఆర్ఎస్ పాలనలో జీవనదిలా మారిన కూడవెల్లి వాగు

-అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం

-కారు గుర్తుకు ఓటేసి కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలి

-ఆయన సతీమణితో కలిసి ప్రచారంలో పాల్గొన్న జెడ్పి ఛైర్మన్ రోజాశర్మ








మిరుదొడ్డి, నవంబర్ 19, మనం న్యూస్ః బీజేపి, కాంగ్రెస్ నాయకులు వారి రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే ప్రజల్లో తిరుగుతున్నారని జెడ్పి ఛైర్‌పర్సన్ రోజారాధాకృష్ణ శర్మ అన్నారు. ఆదివారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని అల్మాస్‌పూర్, జంగపల్లి, వీరారెడ్డిపల్లి, మాదన్నపేట, ఖాజీపూర్, బేగంపేట, రుద్రారం, భూంపల్లి, అక్బర్‌పేట గ్రామాల్లో దుబ్బాక అసెంబ్లీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్ధతుగా ఆయన సతీమణి కొత్త మంజులత, రాష్ట్ర యువజన నాయకులు సోలిపేట సతీష్‌రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో జరగని అభివృద్ధి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలో నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను తెలంగాణలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. దుబ్బాక నియోజకవర్గ రైతాంగానికి ఎల్లవేళలా సాగునీరు అందించాలన్న ఉద్దేశంతో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి కూడవెల్లి వాగును జీవనదిలా ప్రవహించేలా చేసి రైతుల కళ్లల్లో ఆనందం చూసిన ప్రభుత్వం బిఆర్ఎస్ అని కొనియాడారు. కానీ బీజేపి, కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్‌పై విమర్శలు చేస్తూ ఓట్లు దండుకోవడం కోసం ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. దుబ్బాక ఉప ఎన్నికలో బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా మళ్లీ ప్రజల వద్దకు ఓట్ల కోసం వస్తుంటే చాలా విడ్డూరంగా ఉందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రైతుబీమా, రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్, ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడికతీత, ప్రతి ఇంటికి తాగునీరు వంటి పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పేద ప్రజల సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందాలంటే జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామాల్లో కాంగ్రెస్, బీజేపి నాయకుల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు మంజుల నర్సింహారెడ్డి, కంచం యాదగిరి, పన్యాల వెంకట్‌రెడ్డి, మమత మధు, అనసూయ ప్రతాప్, భాగ్యలక్ష్మి, ఎంపిపి సాయిలు, జెడ్పిటిసి లక్ష్మి లింగం, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు బాల మల్లేశం గౌడ్, ఎంపిటిసి భాగ్య చిరంజీవి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి, బిఆర్ఎస్ నాయకులు లింగాల వెంకట్‌రెడ్డి, బాలకృష్ణ, సురేష్ గౌడ్, కైలాస్‌తోపాటు అక్బర్‌పేట భూంపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు



ములుగు, నవంబర్ 19, మనం న్యూస్ః బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవు తుందని ఎఫ్‌డిసి ఛైర్మన్ వం టేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆది వారం రోజున ములుగు మం డలం కొత్తూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యాదవులు సుమారు 30 మది మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జోగిని రవి, సర్పంచ్ బాలమల్లేష్ ఆధ్వర్యంలో ఎఫ్డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజేపి, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మాయమాటలతో మోసం చేస్తున్నాయని, కానీ ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేస్తూ బిఆర్ఎస్ ప్రజా సంక్షేమ పాలన సాగిస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామ న్నారు. ఈక ఆర్యక్రమంలో బక్క విష్ణు, అశోక్, బంటు, పురుషోత్తం, చింతల స్వామి, కొత్తూరు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రచార జోరు పెంచిన కాంగ్రెస్

### తిమ్మాపూర్‌లో ఇంటింటి ప్రచారం



జగదేవ్‌పూర్, నవంబర్ 19, మనం న్యూస్ః త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని వేగవంతం చేసింది. కాంగ్రెస్ గజ్వేల్ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డికి మద్ధతుగా జగదేవపూర్ మండలం తిమ్మాపూర్‌లో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కేసిరెడ్డి రవిందర్‌రెడ్డిలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు సుపరిపాలన అందుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డికి మద్ధతుగా హస్తం గుర్తుకు తమ ఓటు వేసి అత్యధిక మెజార్టీతోగెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కాంగ్రెస్‌తోనే అన్ని అన్నివర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. బిఆర్ఎస్, బీజేపి పార్టీలు మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతున్నాయని, వారిని ప్రజలు నమ్మే పరిస్థితులు లేవన్నారు. రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలకు ఆర్షితులై ఎంతో మంది పార్టీలో చేరుతున్నారని, ఆరు గ్యారంటీల ద్వారా ప్రజా సంక్షేమానికి పాటుపడుతా మన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌కు ప్రజలు ఒక్క అవకాశం ఇవ్వాలని, హస్తం గుర్తుకు ఓటేసి నర్సారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హనుమంతరెడ్డి, మల్లారెడ్డి, తిమ్మాపూర్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

### ఆలయంలో కార్తీక మాస శోభ



జ కొమురవెల్లి, నవంబర్ 19, మనం న్యూస్ః ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లి కార్జున స్వామి ఆలయానికి భక్తు లు పోటెత్తారు. భక్తుల పాలిట కొంగుబంగారంగా బాసి ల్లుతున్న కోరమీసాల రాయుడు కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి ఆలయానికి కార్తీక మాసం సందర్భంగా ఆదివారం రోజున భక్తులు స్వామి వారి దర్శనానికి క్యూ లైన్‌లో వెళ్లి దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు దీపాలంకరణ చేశారు. పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కొండపై ఉన్న రేణుక ఎల్లమ్మ, నల్లపోచమ్మ అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని వసతులు కల్పిస్తున్నాయి ఆలయ వర్గాలు. ఈ కార్యక్రమంలో ఈఓ బాలాజీ, ఏఈఓలు వైరాగ్యం అంజయ్య, గంగపురం శ్రీనివాస్, సూపరిండెంట్ నీల శేఖర్, ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, అర్చకులు ఒగ్గు పూజారులు, ఆలయ సిబ్బంది, సార్ల విజయ్ కుమార్, నర్సింలు, బ్రామాండ్లపల్లి అంజయ్య, మాధవి పాల్గొన్నారు.

## నేడు గజ్వేల్‌కు హరీష్‌రావు

-కేసీఆర్‌కు మద్ధతుగా రోడ్ షో

-బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెండె మధు



గజ్వేల్, నవంబర్ 19, మనం న్యూస్ః గజ్వేల్ బిఆర్ఎస్ అభ్యర్థి కేసీఆర్‌కు మద్ధతుగా మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ అభ్యర్థి హరీష్‌రావు నేడు గజ్వేల్ కు రానున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెండె మధు తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుత ూ నేడు గజ్వేల్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రాంతంలో హరీష్‌రావు గజ్వేల్ బిఆర్ఎస్ అభ్యర్థి, సీఎం కేసీఆర్‌కు మద్ధతుగా నిర్వహించనున్న రోడ్ షోలో హాజరుకానున్నారని, ఇందుకు మండలంతోపాటు చుట్టుపక్కల మండలాల నుండి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరై రోడ్ షోను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈసారి ఎన్నికల్లో కేసీఆర్‌కు హ్యాట్రిక్ మెజార్టీతో గెలిపించుకుందామని కోరారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, ఇందుకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కృషి చేయాలని, నేటి రోడ్ షోను విజయవంతం చేయాలన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో సెంచరీ కొట్టబోతున్నాం

**-బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి**

**-బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపి నాయకులు**





రామచంద్రాపురం, నవంబర్ 19, మనం న్యూస్ః రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్‌లో చేరుతున్నారని, ఈసారి ఎన్నికల్లో రాష్ట్రంలో సెంచరీ సీట్లు బిఆర్ఎస్ సాధించడం ఖాయమని బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజిలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపి సీనియర్ నాయకులు సంజీవ్, బిఎస్పీ నాయకులు సోహైల్, కాంగ్రెస్ నాయకులు శంకర్ తదితరులు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ 60 ఏళ్లలో సాధించని ప్రగతిని దశాబ్ధి కాలంలో చేసి చూపించామన్నారు. అవినీతికి తావు లేకుండా పూర్తి పారదర్శకతతో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిడచంతోపాటు కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి చేపట్టామన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి, సీనియర్ నాయకులు సపాన దేవ్, పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వందశాతం పోలింగ్ జరగాలి

**-ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రదర్శన**

పాపన్నపేట, నవంబర్ 19, మనం న్యూస్ః వందశాతం పోలింగ్ నమోదయ్యేందుకు ఓటర్లలో చైతన్యం కలిగించేలా విద్యార్థులు చేసిన ఓ వీడియోపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని కుర్తివాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ పాఠశాల ఆవరణలో 'ఓటరూ నీ చేతికి వచ్చింది పవరూ.. ఓటేసి చూపించు రానున్న ఫ్యూచరు.. ఓడిపోనియ్యకు నీ ఓటును గెలిపించేయ్ ప్రజాస్వామ్య బాటను'.. అంటూ అందరినీ ఆకట్టుకునేలా వీడియో రూపంలో ఓటర్లను చైతన్యం చేసే ప్రయత్నాన్ని పలువురు ప్రశంసిస్తున్నారు. గైడ్ ఉపాధ్యాయుడు అంజా గౌడ్ సహకారంతో విద్యార్థులు ఈ ప్రదర్శన చేయడం పట్ల తెలు ఉపాధ్యాయుడు అంజా గౌడ్‌ను అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా అంజాగౌడ్ మాట్లాడుతూ ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ విలువైన ఓటును వినియోగించుకోవాలని, వందశాతం ఓటింగ్‌లో పాల్గొని ఓటు ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని వెల్లడించారు.

# ఏ ఒక్కరికీ అందని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు

**-హామీల అమలులో బిఆర్ఎస్ విఫలం**

**-పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు**

గజ్వేల్, నవంబర్ 19, మనం న్యూస్ః బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫ లమైందని కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు అన్నారు. ఆదివారం ఆయన మున్సిపల్‌లోని 6, 7 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థి తూం కుంట నర్సారెడ్డికి మద్ధతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రెండుసార్లు ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాడన్నారు. గజ్వేల్‌లో కోట్లతో అభివృద్ధి చేశామని చెప్పడం తప్ప మున్సిపాలిటీలోని వార్డుల్లో ఎలాంటి అభివృద్ధి జరిగిందో చర్చకు రావాలని అధికార పార్టీ నేతలకు ఆయన సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో గజ్వేల్ పట్టణానికి ఐదు వేల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి ఏ ఒక్కరికైనా ఇల్లు ఇచ్చారా అని ప్రశ్నించారు. ఇందిరాపార్కు నుండి కోట మైసమ్మ వరకు రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు డబుల్ బెడ్‌రూమ్‌లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందిరమ్మ పాలనలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అన్ని పథకాలు అమలు చేస్తామన్నారు. కేసీఆర్‌ను నమ్మి రెండుసార్లు అధికారం ఇస్తే గజ్వేల్ ప్రజలకు ఆయన చేసిందేమిటని ప్రశ్నించారు. వందల కోట్లతో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పడం తప్ప మున్సిపాలిటీలోని వార్డుల్లో ఎలాంటి అభివృద్ధి జరిగలేదన్నారు. కావున ప్రజలు ఈసారి ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి తూంకుంట నర్సారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.



## మెదక్‌పై ముచ్చటగా మూడోసారి ఎగిరేది బిఆర్ఎస్ జెండా

**-మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొమ్మాట బాబు**



నిజాంపేట, నవంబర్ 19, మనం న్యూస్ః మెదక్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొమ్మాట బాబు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రం సాధించాక ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. అలాగే మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డి మెదక్ అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, మండల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఈసారి ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి విజయం సాధించడం ఖాయమన్నారు. మెదక్ మహిళల నోట నుండి ఆడబిడ్డ గెలుపు ఖాయమంటున్నారన్నారు. ఆమెను భారీ మెజార్టీతో గెలిపించుకుంటారన్నారు. కారు గుర్తుకు ఓటేసి పద్మా దేవేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.

## జగ్గారెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



కొండాపూర్, నవంబర్ 19, మనం న్యూస్ః కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై ఆదివారం సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలానికి చెందిన కొండాపూర్, మల్లేపల్లి, సీతారాంకుంట, దొబ్బకుంట పలు గ్రామాల యువజన సంఘాల నాయకులు ఆదివారం మల్కాపూర్‌లో సంగారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తూర్పు జయప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గంలో మరోసారి గెలవడం ఖాయమని, అదేవిధంగా రాష్ట్రంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై. ప్రభు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, సొసైటీ ఛైర్మన్‌లు ఎల్. శ్రీకాంత్‌రెడ్డి, మాణిక్యంరెడ్డి, ఎంపిపి మనోజ్‌రెడ్డి, ఎంపిటిసి నర్సింహారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, శివారెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పీకి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

**నీలం మధుకే మా ఓటంటున్న మాదారం గ్రామస్తులు**

పటాన్‌చెరు, నవంబర్ 19, మనం న్యూస్ః పటాన్‌చెరు నియోజకవర్గం బిఎస్పీ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు మాదారం గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. కనీవినీ ఎరుగని రీతిలో స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలు రోడ్ షోలో భాగంగా వాడవాడలా ప్రతి ఒక్కరు మా ఓటు నీకే బిడ్డా.. అంటూ తమ ప్రేమ ఆప్యాయతను ప్రకటించారు. రోడ్ షో అనంతరం భారీ ఎత్తున బిఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపి పార్టీల నుండి కార్యకర్తలు నీలం మధు ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారిలో అంబేద్కర్ యూత్, అశోక్, లక్ష్మి, మంత్రికుంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింగ్‌రావు, తోట్లి రామకృష్ణ, నర్సింలు, గోవిందు, మాచబోయిన వెంకటేష్, లింగమ్మ, దువ్వగుంట మల్లేష్ తదితరులు చేరారు.



# క్షేత్రస్థాయిలో స్ట్రాంగ్‌రూమ్‌ల పరిశీలన

## జిల్లా ఎనినకల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్



సిద్దిపేట, నవంబర్ 19, మనం న్యూస్ ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఆదివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ హుస్నాబాద్, సిద్దిపేట నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ జయశ్రీబోజ్, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ మన్మోహన్ ప్రసాద్‌తో కలిసి ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో నాలుగు నియోజకవర్గాలకు సంబంధించి ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్‌రూమ్, కౌంటింగ్ సెంటర్ల పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మార్గదర్శకాల ప్రకారం స్ట్రాంగ్ రూమ్‌ను సిసి కెమెరాల ఏర్పాటు, కౌంటింగ్ సెంటర్లలో ఓట్ల లెక్కింపుకు ఫర్నీచర్‌తో కూడిన కౌంటర్‌లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఓట్ల లెక్కింపు రోజు అనుసరించాల్సిన ప్రక్రియపై ఆర్ఓ, పోలీస్ అధికారులకు వివరించారు. అంతకుముందు రాజీవ్ రహదారి నాగులబండ సమీపంలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టి పొన్నాల సెంటర్‌ను పరిశీలించారు. వీరి వెంట సిపి శ్వేత, ఆర్ఓలు గరిమా అగ్రవాల్, రమేష్‌బాబు, బన్సీలాల్, బెన్‌షాలెమ్, ఏసిపిలు చంద్రశేఖర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మార్పు కోరుతున్నారు

## సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూజల హరికృష్ణ



సిద్దిపేట, నవంబర్ 19, మనం న్యూస్ ప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలు విసిగి పోయారని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూజల హరికృష్ణ అన్నారు. చిన్నకోడూరు మండలం అనంతసాగర్ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూజల హరికృష్ణ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట బిడ్డగా ఒక్కసారి అవకాశం ఇస్తే రాష్ట్రానికే ఆదర్శంగా సిద్దిపేటను తీర్చిదిద్దుతానన్నారు. పదేళ్ల పాలనలో నిత్యావసర సరుకుల ధరలు పెంచి మోడీ, కేసీఆర్ ప్రజల నడ్డి విరిచారని, ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో గంప మహేందర్, కలీమొద్దీన్, హర్షద్ వాహబ్, అజ్మత్ సాయి, ప్రతాప్, మున్నా తదితరులు పాల్గొన్నారు.



# బెల్టు షాపులపై స్పెషల్ టాస్క్‌ఫోర్స్ దాడులు

సంగారెడ్డి, నవంబర్ 19, మనం న్యూస్ః అక్రమంగా మద్యం అమ్ముతున్న బెల్టు షాపులపై స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి 43 లీటర్ల మద్యం స్వాధీనం చేశారని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అసాంఘిక,చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు గాను ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నాయన్నారు. ఈ దాడుల్లో భాగంగా చిమ్నాపూర్‌కు చెందిన కాట్రోత్ రాము ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా తన దుకణంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నాడన్న నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి వారి వద్ద మొత్తంగా 43 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని నిందితులతో సహా మద్యాన్ని, సొత్తును విచారణ నిమిత్తం సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. కల్హేర్ గ్రామానికి చెందిన కొత్తచెర్వు విజయ్ ఎలాంటి అనుమతులు లేకుండా తన దుకాణంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నాడన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి కొన్ని లీటర్ల మద్యం స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం విచారణ నిమిత్తం కల్హేర్ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.



# చింత ప్రభాకర్ గెలుపే లక్ష్యం

## -జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు పెద్దాగౌడ్

## -మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దు

## -బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్



సదాశివపేట, నవంబర్ 19, మనం న్యూస్ః అందరికీ అందుబాటులో ఉండి అభివృద్ధి చేసే నాయకుడు చింత ప్రభాకర్ అని, జరగనున్న ఎన్నికల్లో చింత ప్రభాకర్ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు పెద్ద గౌడ్, కౌన్సిలర్ పిచేరాగడి రేణుక శివకుమార్ అన్నారు. ఆదివారం చింత ప్రభాకర్, నాయకులు శివరాజ్ పాటిల్, రాజేశ్వర్ దేశ్‌పాండే, మున్సిపల్ వైస్ ఛైర్మన్ చింత గోపాల్‌తో కలిసి 14వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు బీజేపి, కాంగ్రెస్‌ల మోసపూరిత మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఓటర్లు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పెద్దాగౌడ్ మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే చింతా ప్రభాకర్‌నే ప్రజలంతా తమ ఓటు కారు గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రఘు గౌడ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అండర్ - 19 జాతీయ క్రీడలకు ఎంపికైన రితీష్‌రాజ్

## -అభినందించిన సిద్దిపేట స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రతినిధులు



సిద్దిపేట రూరల్, నవంబర్ 19, మనం న్యూస్ః స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ - 19 స్విమ్మింగ్ విభాగంలో హైద రాబాద్‌లోని సరూర్ నగర్‌లో జరిగిన క్రీడలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రితీష్‌రాజ్ జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికయ్యాడు. రితీష్‌రాజ్ ప్రస్తుతం ఎంపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్నా డు. ఈ క్రమంలో హైద రాబాద్‌లో జరిగిన బ్యాక్ స్ట్రోక్ 200 మీటర్ల ఈవెంట్‌లో ద్వితీయ స్థానం సాధించి జాతీయ స్థాయి క్రీడలకు ఎం పికయ్యాడు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా స్విమ్మింగ్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి గుండి ప్రవీణ్, అండర్ - 19 హెచ్‌జిఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సమ్మయ్య, ఇంచార్జ్ వెంకటేష్, ఫిజియో సామలేటి మహేష్, వ్యాయామ ఉపాధ్యాయులు సురేష్, భరత్‌రెడ్డి, రవిందర్, దేవరాజ్, ప్రేమ్, రంగనాథ్, హరిబాబు, శ్రీనివాస్, నరేష్ తదితరులు రితీష్‌రాజ్‌ను అభినందించారు. జాతీయ స్థాయి క్రీడల్లో సైతం రాణించి సిద్దిపేటకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

# సదర్ ఉత్సవాలు నిర్వహిస్తాం




సిద్దిపేట, నవంబర్ 19, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేటలో సదర్ ఉత్సవాలు నిర్వహించడం సంతోషకరమని హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట యాదవ సదర్ ఉత్సవ కమిటీ యాదవ సంఘం అధ్యక్షులు పయ్యావుల ఎల్లం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కోర్టు సమీపంలో నిర్వహించిన సదర్ సై ఆటలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సిద్దిపేటకు అన్నీ వచ్చాయి. ఈ సదర్ పండుగతో సంపూర్తి అయిందన్నారు. ప్రతి సంవత్సరం యాదవులు గొప్పగా జరుపుకునే పండుగ సదర్ ఉత్సవాలు నిర్వహించుకుందామన్నారు. అనంతరం నిర్వాహకులు హరీష్‌రావును ఘనంగా సన్మానించారు. హర్యాణా రాష్ట్రం నుండి తెచ్చిన దున్నలతో విన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సందీప్, హరిబాబు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజల మధ్య ఉండే ప్రభాకర్‌ను గెలిపించాలి

## తండ్రి గెలుపు కోసం తనయ ఆరాటం

సంగారెడ్డి, నవంబర్ 19, మనం న్యూస్ః నిత్యం ప్రజల మధ్య ఉండే చింత ప్రభాకర్‌కు ఓటేసి గెలిపించాలని సంగారెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింత ప్రభాకర్ కూతురు స్రవంతి అన్నారు. చింత ప్రభాకు మద్ధతుగా స్రవంతి ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. గత ఎన్నికల్లో చింత ప్రభాకర్ ప్రచారానికి పరిమితం కాగా ఈసారి ఎలాగైనా పీఠం దక్కించుకోవాలని తపనతో భార్య అరుణ, కూతురు స్రవంతి కూడా మున్సిపల్‌తోపాటు మారుమూల గ్రామాలకు వెళ్లి ఓటర్ల నాడి తెలుసుకుంటున్నారు. బిఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ చింత ప్రభాకర్ గెలుపుకోసం కృషి చేస్తున్నారు. ఎలాగైనా నియోజకవర్గంపై పట్టు బిగిస్తూ పల్లెపల్లెన తిరుగూతూ ప్రచార జోరు పెంచారు. తాజాగా యన కూతురు స్రవంతి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని 31, 32 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నియోజకవర్గ మేనిఫెస్టోను ప్రతి గడపకు తిరుగుతూ ఓటర్లకు



వివరించారు. మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వివరించారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉండే ప్రభాకర్‌కు ఓటువేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ లత విజేందర్‌ఎరడ్డి, బిఆర్ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాస్, నవీన్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

-కౌన్సిలర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో...

సంగారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్‌కు మద్ధతుగా నారాయణరెడ్డి కాలనీ, రిక్షా కాలనీలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మి, వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేవిధంగా సీఎం కేసీఆర్ చొరవ తీసుకుంటున్నారన్నారు. కావున ప్రతి ఒక్కరు తమ ఓటును కారు గుర్తుకు వేసి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించినట్లయితే నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందన్నారు.



# హరీష్‌రావు వెంటే మేమంతా

## మద్ధతు ప్రకటిస్తున్న పలు సంఘాలు, అసోసియేషన్‌లు

## -హరీష్‌రావును కలిసి మద్ధతంటూ ముందుకు

సిద్దిపేట, నవంబర్ 18, మనం న్యూస్ ప్రతినిధిః రికార్డు మెజార్టీయే లక్ష్యంగా బిఆర్ఎస్ అభ్యర్థి హరీష్‌రావుకు ప్రజల నుండి సంపూర్ణ మద్ధతు లభిస్తోంది. ఇప్పటికే స్థానిక గులాబీ నేతలు హరీష్‌రావు స్టార్ క్యాంపెయినర్ కావడంతో ప్రచార బాధ్యతలు భుజాన వేసుకోగా స్థానిక నేతలే అంతా తామై ప్రచారం నిర్వహిస్తున్నారు. ఊరు, వాడా అనే తేడా లేకుండా సంపూర్ణ మద్ధతిస్తున్న పలు సంఘాలు, అసోసియేషన్‌లు ఆదివారంనాడు సిద్దిపేటలోని హరీష్‌రావు నివాసంలో కలిసి మద్ధతును ప్రకటించారు. ముందుగా తెలంగాణ ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, గుర్రాల శ్రీనివాస్, డప్పు శివ, రాజేందర్, కార్యవర్గ సభ్యులు మద్ధతు ప్రకటించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ వర్గీకరణకు బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని, అసెంబ్లీలో ఇందుకు సంబంధించిన తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్గీకరణకు ఇప్పటికీ కట్టుబడి ఉందని, కానీ బీజేపి మాత్రం ఎన్నికలు రావడంతో కపట నాటకాన్ని ప్రదర్శిస్తుందన్నారు. త్వరలోనే బిఆర్ఎస్ పార్టీ జాతీయ రాజకీయాల్లోనూ చక్రం తిప్పబోతుందని, తప్పనిసరిగా వర్గీకరణ విషయంలో ప్రముఖ పాత్ర పోషించనుందన్నారు.

-జననేతకు జై.... సిద్దిపేట కీర్తిని జాతీయ స్థాయిలో నిలబెట్టిన హరీష్‌రావు వెంటే మేముంటామంటూ పలు సంఘాలు, అసోసియేషన్‌లు కలిసి మద్ధతు ప్రకటిస్తున్నాయి. ఆదివారం రోజున ఏకంగా 21 అసోసియేషన్‌లు పూర్తిస్థాయి మద్ధతును ప్రకటించాయి. వీరిలో తెలంగాణ ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ అసోసియేషన్, తెలంగాణ ప్రైవేటు ఎలక్ట్రికల్ ఫెడరేషన్ తెలంగాణ ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెడరేషన్, సిద్దిపేట జిల్లా అడ్వకేట్ సొసైటీ, తెలంగాణ ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్, గజ్వేల్ ఎలక్ట్రికల్ అసోసియేషన్, దుబ్బాక మండల ఎలక్ట్రికల్ వర్కర్ అసోసియేషన్, సిద్దిపేట ప్రైవేటు ఎలక్ట్రిషన్ అసోసియేషన్, సిద్దిపేట ప్రశాంత్‌నగర్ హౌస్ వైరింగ్ , ఎలక్ట్రిషియన్ అసోసియేషన్, న్యూ ఫ్రెండ్స్ ఆటోమెకానిక్ అసోసియేషన్




సిద్దిపేట, తెలంగాణ మీసేవ సిద్దిపేట అసోసియేషన్, తెలంగాణ కాకిపడగల యువజన సంఘం సిద్దిపేట జిల్లా, యాదవ హక్కుల పోరాట సమితి సిద్దిపేట, తెలంగాణ రాష్ట్ర గురుకుల పేరెంట్స్ అసోసియేషన్, ఎన్‌జిఓస్ కాలనీ సంక్షేమ సంఘం, ప్రశాంత్‌నగర్ సిద్దిపేట, సంతోష్‌నగర్ మెంబర్స్ అసోసియేషన్, ప్రశాంత్‌నగర్ ఆర్యవైశ్యసంఘం, గ్రీన్‌ల్యాండ్ మెంబర్స్ అసోసియేషన్ సిద్దిపేట, పవనసుత యూత్ అసోసియేషన్, ప్రజాసేవ సమితి సిద్దిపేట, సిద్దిపేట ఓల్డ్ ఐరన్ సెల్లర్స్ అసోసియేషన్, పెయింటింగ్స్ అసోసియేషన్ సిద్దిపేట వారు మద్ధతు ప్రకటించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ మీ ప్రేమ, ఆప్యాయత ఎనలేనిదని, అనుక్షణం, మీ గౌరవం పెంచేందుకే పని చేస్తానన్నారు.

-రూరల్ మండలంలో... సిద్దిపేట రూరల్ మండలంలోని రావురూకుల, వెంకటాపూర్ గ్రామాలలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల వెంటే ఉండి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న మంత్రి హరీష్‌రావుకు ఓటేయాలని కోరారు. సిదిదపేట పతారా పెంచుతున్న హరీష్‌రావు పతారాను కూడా పెంచాలన్నారు. ఎన్నికల సమయంలో వచ్చే నాయకులను గుర్తుపెట్టుకొని వారు చెప్పే మాటలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి, జెడ్పిటిసి కోటగిరి శ్రీహరి గౌడ్, ఎంపిపి గన్నమనేని శ్రీదేవి, ఎంపిటిసిలు ఎంపిపి శేరిపల్లి యాదయ్య, ఆయా గ్రామాల సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

-చిన్నకోడూరులో.... మండలాన్ని అన్నింటా అభివృద్ధి చేసిన హరీష్‌రావుకు లక్షా యాభై వేల మెజార్టీ అందిద్దామని పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, ఎంపిపి మాణిక్యరెడ్డిలు కోరారు. గడప గడప ప్రచారంలో భాగంగా మల్లారం, సికింద్లాపూర్ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గం నేడు రాష్ట్రంలోనే ఐకాన్‌గా మారిందని, స్వచ్ఛతలో, అభివృద్ధిలో అవార్డులు వచ్చాయన్నారు. రైతులు ఇబ్బంది పడొద్దనే ఉద్దేశంతో రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు తీసుకువచ్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జ్యోతి ఆంజనేయులు, జయవర్ధన్‌రెడ్డి, సొసైటీ ఛైర్మన్‌లు సదానందం, కనకరాజు, ఏఎంసి ఛైర్మన్ కొండం వనిత రవిందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




-నంగునూరులో... బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, తెరాస మండల పార్టీ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిజలోని రాజ్‌గోపాల్‌పేట గ్రామంలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, ఎన్నికలు రాగానే ఇతర పార్టీల నాయకులు వచ్చి ఆగమాగం చేస్తారన్నారు. అలాంటి వారి మాయమాటలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో హరీష్‌రావుకు లక్ష యాభై వేల మెజార్టీ రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏల రాజేందర్, ఎంపిటిసి జాజాల సుమలత, పిఏసిఎస్ ఛైర్మన్ మహిపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య,





వేముల వెంకట్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రంగు గౌడ్, జాజాల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.













